నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | జనవరి 07. 2025 | www.navatelangana.com

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఎస్పీడి. జానకి ఆధ్వర్యం లోప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 15 అర్జీలను స్వీకరించారు. తక్షణమే సంబంధిత ఎస్ఐ,సీఐ , డీఎస్పీ లతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిని సమీక్షించి, పరిష్కారానికి అవసరమైన సూచ నలు అందించారు.ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయాం దోళనలు లేకుండా, మధ్యవర్తులు లేకుండా పోలీసు సేవలను స్వేచ్ఛగా వినియో గించుకోవాలన్నారు. వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రశాంత్ హోటల్ ను తనిఖీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



పట్టణంలోని హోటల్ ప్రశాంత్ ను సోమవారం ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం తనిఖీ చేశారు. హోటల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా తనిఖీ చేయడం జరిగింది ఇట్టి తనిఖీలో భాగంగా, చికెన్ బిర్యాని, కొన్ని ముడి పదార్థాలను సేకరించారు. వీటిని నాణ్యత ప్రమాణాల కోసం స్టేట్ ఫుడ్ లాబరేటరీ పంపిస్తామని తెలిపారు.ఏమైనా కల్తీ నిర్ధారణ జరిగితే చట్టపరంగా క్రిమినల్ కేస్ రిజిస్టర్ చేపడుతుందన్నారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి విజయ్ కుమార్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్, శ్రీలత జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, మనోజ్ కుమార్, ఇంచార్జ్ ఆఫీసర్ , కరుణాకర్, అంజలయ్య ఆఫీస్ సబార్డినేట్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కౌన్సిలర్ కోట్ల



నవతెలంగాణ జడ్చర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం పై కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి పిలుపు మేరకు జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద ఎకరానికి 15,000 రూపాయలు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 12 వేల రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. ఈ ధర్నాలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

ప్రైవేటు సంస్థల వల్ల ఆటో కార్మికులకు తీవ్ర నష్టం

- ఆటో యూనియన్ జేఏసీ నాయకులు

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



వోల్వో, రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థల వల్ల ఆటో కార్మికులకు తీవ్ర నష్టం వస్తున్నదని ఆటో యూనియన్ జేఏసీ నాయకులు రాములుయాదవ్, నాగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తా నుంచి సోమవారం వందలాది మంది ఆటో డ్రైవర్లు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఇప్పుడు మహబూబ్‌నగర్ పట్టణంలో ఓల్వో, ర్యాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు రావడంతో ఆటో కార్మికులు బతుకు అగమ్యగోచరంగా మారాయన్నారు.నిరసనలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు షేక్ బాబుమియా, రాజు, కృష్ణ, చెన్నయ్య, అంజనేయులు, తిరుపతయ్య, యాదగిరి, మహేష్, హాష్మి శ్రీను,లక్ష్మయ్యఫజల్, ఫక్రు, వీరేష్, నరసింహులు పాల్గొన్నారు.

గుండె పోటుతో ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ మృతి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



విధి నిర్వహణ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. సోమవారం పోలీసుల వివరాల ప్రకారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి జైలు నుండి వెళ్లి, ఖైదీ ని కోర్టులో హాజరు పరచి, తిరిగి ఆ ఖైదీని జైలు కు అప్పగించి, బయటకు వస్తున్న తరుణంలో 3274 పీసీ నెంబర్ గల కానిస్టేబుల్ వెంకటేష్ (50) ఛాతీలో నొప్పి రావడంతో అకస్మాత్తుగా కింద పడిపోయాడు. పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ మిగతా సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్ళగా, చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు.అతనిది చిన్నచింతకుంట మండలం భార్యా కొడుకు కూతురు ఉన్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు.జిల్లా ఎస్పీ జానకి సంతాపం.విధుల్లో అకస్మాత్తుగా మరణించిన కానిస్టేబుల్ వెంకటేష్ మృతికి జిల్లా ఎస్పీ జానకి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఆమె ప్రకటించారు.

రాజరాజేశ్వరీ దేవి అవతారంలో మైసమ్మ

నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగవ రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఏర్పాటు చేసిన చండీ హోమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే అమ్మవారి సన్నిధిలో భక్తులకు వరాలను ఇస్తూ కొలిచిన వారికి కొంగు బంగారం చేస్తూ అందరిని కాపాడే మహిమాన్వితమైన మహిమ గల తల్లి అని కొనియాడారు భక్తులకు సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలి అని ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులకు సూచించారు.ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి సేవలో పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ ,వైస్ చైర్మన్ తులసి రాంనాయక్ ,కోట్ల రాజేష్, శ్రీహరి ,నవాజ్ రెడ్డి, రవిందర్ రెడ్డి, కొల్లి నర్సిం హులు, బంక వెంకటయ్య, యువత అధ్యక్షుడు నీలకంఠం, నీల్యా నాయక్ ,చిర్ప సత్యం ,శివ కుమార్ నారాయణ రెడ్డి రవిందర్ గౌడ్ నరెందర్ గోపాల్ యాదవ్ నర్సింహులు రాజు బక్క బాలయ్య ,ఆనంద్ రాములు ,మల్లేష్ ,శ్రీనివాస్ చారి, గణేష్ చారి, రాజు, మల్లేష్ సంతోష్ సురేష్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ మేరామ్మ యాడి గుడికి భూమి పూజ.

నవతెలంగాణ నవాబ్ పేట

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామ్మ యాడి గుడికి భూమి పూజ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వడిత్యావత్ నీల్యా నాయక్ ఆధ్వర్యంలో పూజ చేశారు. ఈ సందర్భంగా నీల్యా నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మరెమ్మ యాడి దేవాలయ నిర్మాణానికి కేటాయించిన 2 ఎకరాల భూమిని చదను చేయడానికి దాతలు ముందుకు రావడం వల్ల ఆలయ నిర్మాణం కోసం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.త్వరలో ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు రాజు నాయక్ శంకర్ నాయక్ సేవ్యా నాయక్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 123 ఫిర్యాదులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుకు బరోసా ఏదీ ?

వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తాం. రైతును రాజు చేసేదాక విశ్రమించబోం. పెట్టుబడికి రైతు బరోసా పెంచి క్రయ విక్రయాలలో మద్దతు ధర కల్పించి రైతును ఆదుకుంటామని అన్న పాలకులు మాట తప్పారు. 2024లో జరిగిన శాసన సభఎన్నికల్లో ఎకరాకు రైతు బరోసా కింద ఎకరాకు రూ. 10 వేల నుంచి 15 వేలకు పెంచుతామని హామీనిచ్చారు. ఏడాది నుంచి ఇప్పడు అప్పుడంటూ కాలయాపన చేసి మొన్న జరిగిన మంత్రి మండలి సమావేశాల్లో ఎకరాకు రూ. 12 వేలకు బరోసా పెంచుతామని తేల్చి చేప్పారు. పెరుగుతున్న పెట్టుబడి వల్ల రైతుకు ఊరట లేకుండా పాలకులు నిర్ణయాలు చేస్తున్నారని రైతు సంఘం నాయకులు తెలిపారు.

- రైతుకు దిక్కువరు..?
- రాజకీయ సుడిగుండంలో రైతు విలవిల
- స్థానిక ఎన్నికల ఎత్తుగడ
- ఎన్నికల హామీకి తూట్లు
- పెరిగిన పెట్టుబడితో నష్టాల్లో రైతు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



2024లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో రైతు బరోసా ఒకటి.రైతు బరోసాతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు కుటుంబానికి రూ. 12 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు అమలుకు నోచుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సారి ఎకరాకు రూ. 10 వేలు ఇచ్చారు. ఆతర్వాత ఒక ఖరీఫ్ పోయి రబీ సైతం ముగుస్తోంది. ఇప్పటి వరకు బరోసాపై మాటలు తప్ప ఇచ్చిన హామీ నెరవేరలేదు. పత్తి మద్ధతు ధర లేక ప్రయివేటు దళారులకు తక్కువ ధరకు అమ్ముకున్నారు.వరికి తేమ, దూళి ఉందన్న కారణం చేత కొనుగోలు నిరాకరించారు.దీంతో అనేక మంది రైతులు ప్రయివేటును



దళారులకే అమ్ముకున్నారు.ఉమ్మడి జిల్లాలో రైతు బరోసా దుక్కుతుందని అనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతిఏటా 3,35,363 ఎకరాలు సాగవుతున్నది. నారాయణపేటలో 4,29,082ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 5,28,279 ఎకరాలు,వనపర్తి 2,41,726 ఎకరాలు గద్వాల జిల్లాలో 3,40,677 ఎకరాలు సాగవుతోంది. రైతు బరోసా ఇస్తే.. ఈ భూమికి ఎకరారకు రూ. 15 వేలు అందాల్సింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎకరాకు మూడు వేలు తగ్గే అవకాశాలున్నాయి. దీంతో రైతులు రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సెంటు భూమిలేని 2,37,651 వ్యవసాయ కూలీలున్నారు. వీరందరికీ ప్రతీ కుటుంబానికి ఇచ్చే ఆర్థిక సహాయం విషయంలోనూ..ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సింది. ఏడాది కావస్తున్నా... నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయక పోవడంతో రైతులు అందోళనలు చేస్తున్నారు.

ధర లేదు...బరోసా రాలేదు

ఎన్నికలకు ముందు ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని మాట ఇచ్చారు. ఏడాది తర్వాత ఇప్పుడు ఎకరాకు రూ. 12 వేలు అంటూ కొర్రీలు పెట్టడం భావ్యం కాదు. ఇప్పటికే పత్తి వరి పంటలకు సరైన ధర రాక తీవ్ర నష్టపోతున్న మాకు బరోసా 15 వేలు ఇవ్వాలి. లేకుంటే నష్టాల్లో కూరకుపోతాం.

చంద్రయ్య, భూత్పూరు, మండలం, మహబూబ్‌నగర్ జిల్లా

రైతు బరోసా రూ. 15 వేలు ఇవ్వాల్సిందే



ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వకుండా దాట వేతన దోరణి సరికాదు. ఇప్పటికే దిగుబడి లేక ధర రాక నష్టపోతున్న రైతుకు బరోసా ద్వారా ఊరట కల్గించాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, వనపర్తి

రేట్ల పెంపు ఒప్పంద జీవోలు విడుదల చేయాలి : కార్మిక సంఘాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

సివిల్ సప్లయ్ హమాలి కార్మికులకు ఎగుమతి దిగుమతి రేట్ల పెంపు ఒప్పంద జీవోలు విడుదల చేయాలి.కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సి సిఐటీయూ,ఏఐటియుసి, టియుసిఐ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల సంస్థ , జీసీసీ హమాలీ కార్మికులకు 2024-2025 ఎగుమతి దిగుమతి రేట్ల పెంపు కోసం 2024 లో జరిగిన ఒప్పంద జీవోను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల పెంపు, తదితర డిమాండ్స్ సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా ఆరు రోజులుగా చేస్తున్న నిరవధిక ఆందోళన బాగంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు, తెలంగాణ పౌరసరఫరాల సంస్థలో హమాలీ కార్మికులకు 2024 ,2025 ఎగుమతి దిగుమతి రేట్ల పెంపుకు సంబంధించి రేట్ల పెంపు ఒప్పందం జరిగి ఏడాది గడుస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి జీవో కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న 26 రూపాయల నుంచి 29 రూపాయలు పెరిగిందన్నారు. ఈ పెరిగిన రేట్లను 2024 జనవరి నెల నుండే ఏరియర్స్ తో సహా అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. మహిళా స్వీపర్లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనానికి మరో వెయ్యి రూపాయలు అదనంగా చెల్లిస్తామని, బోనస్ 6500 నుండి 7500 చెల్లిస్తామని, యూనిఫామ్



కుట్టుకూలీ 1300 నుంచి 1600 లకు, దసరా పండుగకు ఇచ్చే స్వీట్స్ బాక్స్ 800 నుండి 900 కు పెంచుతూ, సివిల్ సప్లయ్ హమాలీల వలె జిసిసి హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పన వంటి అనేక సదుపాయాలు ఒప్పందంలో చేర్చబడ్డాయని అన్నారు. కానీ ఒప్పంద జీవోను మాత్రం విడుదల చేయకుండా హమాలి కార్మికుల పొట్టలు కొట్టే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వారి న్యాయమైన సమస్యల సాధనకై జనవరి ఒకటి నుండి ఇరవధిక ఆందోళనలకు దిగిన సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం విడ్డూరం అన్నారు. తక్షణమే జీవో విడుదల చేసి కార్మికుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ,సీఐటీయూ,టీయూసీఐ, సంఘాల నేతలు పి.సురేష్,నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేష్,చంద్రకాంత్,రాజు,బుట్టో పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని మెట్టుగడ్డ తండాలో సీసీ రోడ్డును తండా కాంగ్రెస్ నాయకులు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తాండాలోని వార్డులలో రోడ్ల వర్షాకాలంలో పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారని సీసీ రోడ్డు మంజురు చేయాలని ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేసారని తాండా వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె లక్ష్మణ్ నాయక్,బాలు నాయక్,దాక్యా నాయక్, ఉపేందర్, హరి, గోపాల్, రాజు, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

నవతెలంగాణ- జడ్చర్ల

పోలేపల్లి సెజ్ లో పాఠశాలలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేయనున్నట్టు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్న జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ,రాష్ట్ర అర్అండ్ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ఎంపీలు,ఎమ్మెల్యేలు హజరు కానున్నట్టు తెలిపారు. విద్యార్థులను విద్యార్థుల్లో శాస్త్ర.సాంకేతిక అంశాలపట్ల ఆసక్తి పెంపొందించడంలో పాటు నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించేందు కోసం రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జనవరి 7,8,9 తేదీల్లో జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వీకేఎం,ఎస్ ఎంఐఎంఎస్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఎస్ సి ఈ ఆర్.టి, ఎస్. సీ ఆర్ టీ ప్రతి



ఏటా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థుల సృజనకు పనను పెట్టేలా దేశవ్యాప్తంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తోందన్నారు. ఒక్కోసారి ఒక్కో జిల్లాలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తారు.ఈ ఏడాది మహబూబ్ నగర్ కు అవకాశం దొరికింది .14 ఏళ్ళ తర్వాత మళ్ళీ రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనలకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కానుంది జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి ప్రత్యేక పర్యవేక్ష వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.జిల్లా గౌరవం ఇనుమడింపజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేదిక నిర్మాణం, రిజిస్ట్రేషన్, పార్కింగ్, భోజనాలు తయారి, పార్కింగ్, రవాణా, వసతి ప్రయోగాల కోసం అంశాల వారిగా గదుల కెటాయింపును అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు.రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించేందుకు కోసం ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు

అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం.

నవ తెలంగాణ మహబూబ్ నగర్

యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ , పిజి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి పిజి కోర్సు లో బోధించడానికి తెలుగు ,జూవాలజీ , సబ్జెక్ట్స్ మరియు డిగ్రీ కోర్సు లో బోధించడానికి పొలిటికల్ సైన్స్ (ఉర్దూ మీడియం) సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ లో (పోస్ట్ గ్రాడ్యుయేషన్) లో సంబంధిత సబ్జెక్టులో 55% శాతం మార్కులు , ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్, స్లెట్, సెట్, పి హెచ్ డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. పై సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు, అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలత 08-01-2025 (బుదవారం) సాయంత్రం నాలుగు గంటల లోపు యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆఫీస్ మహబుబ్ నగర్ లో దరఖాస్తు చేసుకోవాలి . దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో, 09- 01-2025 గురువారం నాడు ఉదయం 11:00 గంటలకు యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, లో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష) హాజరు కావాలని, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ తేలియజేశారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామములో పూలే అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకా రులను క్రీడల పట్ల ప్రోత్సహించలని,గ్రామీణ ప్రాంతంలో క్రీడల్లో ప్రతిభాగాల క్రీడాకారులు ఉంటారని వారిని వెలికి తీసే బాధ్యత గ్రామ పెద్దలదే అని లక్ష్మారెడ్డి అన్నారు.పూలే అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు రాజకీయాలక తీతంగా ప్రతి సంవత్సరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.గ్రామాలలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేసుకోవాలని ఎన్నికల తరువాత గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాలని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూయించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి స్నేహభావానికి తోడ్పడుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. క్రీడల గురించి సింగల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు, ఆర్గనైజర్స్ విస్లావత్ చందర్ నాయక్, మహమ్మద్ ఖాజా మైనోద్దిన్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహరాజు ,ప్రసంగించారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ అనంతయ్యమాజీ సర్పంచ్ సౌజన్య రఘుగుప్త, నాయకులు ప్రతాప్, నాగిరెడ్డి,డీలర్ నారాయణ, ఆర్గనైజర్ రమేష్, కృష్ణ గౌడ్,గౌరయ్య, గ్రామస్తులు గోపాల్ గౌడ్ సత్యనారాయణ గౌడ్,రఘు గౌడ్ కృష్ణయ్య గౌడ్ యాదయ్య యాదవ్ మెండె శ్రీనివాస్ తాహెర్,సేవ్య నాయక్, రామ్మోహన్ రెడ్డి, లింబ్యానాయక్ క్రీడాకారులు పాల్గొన్నారు.

2024 లో 410810 గోపి కేసులు...10098 మరణాలు

- ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షక అధికారి డాక్టర్ సంపత్ కుమార్ సింగ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా జనరల్ ఆసుపత్రిలో 2024 ఏడాదిలో అన్ని విభాగాలలో కలిపి 410810 గోపి కేసులు రిజిస్టర్ కాగా 10098 మరణాలు జరిగినట్లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షక అధికారి డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో 2024 ఏడాది వార్షిక నివేదికను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చిన తర్వాత ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మంచి వైద్యం అందించి జీవం పోసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో పోటీ పడుతూ 8154 ప్రసవాలు చేసినట్లు వారు వెల్లడించారు. వివిధ విభాగాలలో 42241 ఆపరేషన్లు జరిగినట్లు వెల్లడించారు. కొన్ని ముఖ్యమైన విభాగాలకు గచ్చిబౌడీలు లేకపోవడం ఇక్కడ ఇబ్బంది జరుగుతుందని ప్రభుత్వానికి నివేదిక అందించామని తెలిపారు. ఇక్కడ సౌకర్యాలు లేక అనివార్య పరిస్థితులు కొన్ని కేసులను హైదరాబాదుకు పంపించవలసి వస్తుందన్నారు. ప్రతిరోజు ఆసుపత్రిలో యావరేజ్ గా 1700 అవుట్ పేషెంట్ స్,125 ఇన్ పేషెంట్స్ వస్తున్నారని తెలిపారు. 2025 ఏడాదిలో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మంచి వైద్యం అందించేందుకు కృషి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, రోగులతో ఆప్యాయంగా నడుచుకునే విధంగా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ సూపరెంట్ సునీల్ కుమార్ ఆర్ఎంవోలు డాక్టర్ జరీనా డాక్టర్ దుర్గ , డాక్టర్ అమరావతి , డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
వనపర్తి
మంగళవారం | జనవరి 07. 2025 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ,అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు , ఆర్డీవో సుబ్రహ్మణ్యం లతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించరాదని ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ప్రజావాణికి 60 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

పథకాలు ఎగవేసేందుకు ప్రభుత్వం కుట్ర : బీఆర్ఎస్



నవతెలంగాణ పెబ్బేరు

మాయ మాటలు చెప్పి పెద్దపెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ఎగవేసేందుకు కుట్ర చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో పెబ్బేరు మండల, టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దండగ కాదు వ్యవసాయం పండగ అనేలా చేసి చూపించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు.ఎన్నికల వేల రైతులకు రైతుబంధు 15000 చొప్పున ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తానని మాట మార్చడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ టిఆర్ఎస్ నాయకులు దిష్టిబొ మ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, నాయకులు పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, శంకర్ నాయుడు రాజశేఖర్ మధు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ యాదగిరి గట్టు, మొగులయ్య, రామన్ గౌడ్, గోవిందు నాయుడు, వెంకటయ్య, వేణు, మూర్తి నాయుడు, సందీప్ రెడ్డి, కొండల్ హర్షవర్ధన్ రెడ్డి గోకరి పబ్బ శేఖర్ గౌడ్ బస్వరాజ్‌గౌడ్, వేణు వడ్డే సీను, సురేష్, రాముడు, రమేష్, సేకరాచారి పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్

నవతెలంగాణ వీపనగండ్ల

ఎన్నికల హామీని నిలబెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ అన్నారు. రైతు భరోసా పై మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనగా నిరసన కార్యక్రమాన్ని బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేపట్టారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది అయిన తర్వాత 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం రైతులను దగా మోసం చేయడమేనని మండిపడ్డారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వేణు మాధవ రెడ్డి, చాపల సాయిబాబా వేణుగోపాల్ రెడ్డి మౌలాలి కురుమయ్య, సాయిరాం, సమీర్ ముంత బిచ్చన్న, వెంకటస్వామి, పాల్గొన్నారు


టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఎస్ జయరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని టీఎస్‌యుటిఎఫ్ 2025 నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు .మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుతూనే ఉపాధ్యాయుల హక్కులకై టి ఎస్ యు టీ ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన డిటెన్షన్ విధానం వల్ల పిల్లలు బడికి దూరమై బాల కార్మికులు తయారయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చెన్న కేశవులు మండల ఉపాధ్యక్షులు కౌసల్య, ఎల్లస్వామి కోశాధికారి బుసిరెడ్డి సీనియర్ నాయకులు నారసింహ, నాగ శేషు, మండల నాయకులు సమీ,శ్రీనివాసులు, హుస్సేన్ మియా,తిరుపతి, శ్రవణ్,నరసింహ, ఆంజనేయులు, రమేష్,పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఈ ఉద్యోగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీరు చేస్తున్న న్యాయమైన నిరవధిక సమ్మెను న్యాయం చేయాలని 28 రోజులుగా వీరు చేస్తున్న సమ్మె వారి యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి 20 లక్షల జీవిత భీమా, ఆరోగ్య బీమా 10 లక్షలు వర్తింపజేయాలని, ఈ ఉద్యోగులు మరణిస్తే 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని , ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈపీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. వీరిని ఆహ్వానించి చర్చలు జరిపి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాలతి, కవిత ,లక్ష్మీ ,ఉమా, పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం మారెడ్ పల్లి వాగు రైల్వే బ్రిడ్జి దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.సోమవారం నాడు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మదనాపురం కొన్నూర్ గ్రామాల మధ్య ఉన్న రైల్వే బ్రిడ్జి దగ్గర వ్యక్తి చనిపోయాడని వెల్లడించారు.ఎవరైనా మృత దేహాన్ని గుర్తు పట్టినట్లైతే మదనాపురం పోలీసులకు,8712670633,8712070630 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి మస్తాన్

నవతెలంగాణ వనపర్తి



విద్యుత్ కార్మిక సంఘం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వనపర్తి జిల్లాకు చెందిన ఎం.డి మస్తాన్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ జిల్లా కార్యవర్గం సోమవారం ప్రకటనలో పేర్కొంది. యూనియన్ రాష్ట్ర నాల్గోవ మహాసభలు రెండు రోజులపాటు (4,5 తేదీలలో) సిద్దిపేట జిల్లాలో నిర్వహించారని తెలిపారు. మహాసభలలో తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఓ అండ్ ఎం ఉద్యోగులు ఆర్టిజన్ కార్మికులు పీసు రేటు కార్మికులకు సంబంధించిన పలు విషయాలను రాష్ట్ర మహాసభలో చర్చించారని పేర్కొంది. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ లోకి వనపర్తి జిల్లా నుండి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డీ.మస్తాన్ (ఎల్ ఎం) ను ఏకగ్రీవంగా మహాసభలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన మస్తాన్ కు టి జి యు ఈ ఈ యు- సిఐటియు వనపర్తి జిల్లా జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు అభినందనలతో పాటు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ంలో జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులు అందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు ప్రభుత్వ అధికారులు సిబ్బంది సహ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో. ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు, మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. దీనిని పురస్కరించుకొని జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐడిఓసి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించినట్లు ఈ ర్యాలీలో అధికారులు యువత ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ చేయించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచి త్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ,ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- పానగల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు. పానగల్లు మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ముగింపు సందర్భంగా నాయకులు దీక్షలు చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎండి జబ్బర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏం బాల్యా నాయక్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జమ్ములయ్య ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీల ఎగుమతి దిగుమతి కూలి రేట్లు పెంచాలి

నవతెలంగాణ- వనపర్తి


తెలంగాణ పౌర సరఫరాల సంస్థ మరియు జిసిసి హమాలీల 2024 - 25 ఎగుమతి- దిగుమతి కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ హమాలీ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం)రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ మాట్లాడుతూ తెలంగాణ పౌర సరఫరాల సంస్థ మరియు జిసిసి హమాలీల 2024 -25 ఎగుమతి- దిగుమతి రేట్ల పెంపుకోసం 3.-10-24న జరిగిన ఒప్పందం ప్రకారం తక్షణమే జీవో విడుదల చేసి ఒప్పందంలో అంగీకరించిన విధంగా పెరిగిన రేట్లు అనుగుణంగా ఏరియర్స్ తో సహా చెల్లించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వనపర్తి సివిల్ సప్లై హమాలి యూనియన్ అధ్యక్షులు బలరాం ,నాయకులు నూర్ అహ్మద్ ,కొత్తకోట సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు కురుమయ్య, కార్యదర్శి రాజు ,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,సిఐటియు నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం 26,000 ఇవ్వాలి

నవతెలంగాణ వనపర్తి

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, వివిధ కేటగిరీల కింద మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న వాళ్ళందరినీ పర్మినెంట్ చేయాలని, 2 వ పీఆర్సీలో కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్తున్నట్లు 21000 జీతం కార్మికులకు ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్రికుంట నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు మాట్లాడారు. ప్రతినెలా మొదటి వారంలోని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వాటర్ వర్కర్స్ తో సహా అందరికీ ఎనిమిది గంటల పని అమలు చేయాలన్నారు. ప.ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి నాయకులు లాలు, గోపాల్, శాంతయ్య, నరేష్ గౌడ్,గడ్డం కురుమయ్య, యాదగిరి బాలు విజయ్ వెంకటమ్మ, రాణి, పెబ్బేరు మున్సిపల్ నాయకులు గంగన్న, రాజు, భగవంతు కృష్ణ పెంటమ్మ కొత్తకోట అధ్యక్షులు కృపయ్య, ఆనంద్ రాజు నో వేల్ సుగుణమ్మ, నాని తదితరులు పాల్గొన్నారు.

జన మైత్రి పేరుతో క్రీడా పోటీలు



వనపర్తి రూరల్ : పోలీసులకు ప్రజలకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో జన మైత్రి పేరుతో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, లు కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. శాంతి సూచకంగా పావురాలను, బెలూన్లను గాలిలోకి వదిలారు. బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి కాసేపు వారు కూడా ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్యలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరిచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ.

నవతెలంగాణ బిఆత్మకూరు., అమరచింత మండల కేంద్రంలో గత నెలలు జరిగిన యూనియన్ బ్యాంకు దోపిడి ప్రయత్నంలో పట్టుకోవడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం ఎస్పీ కార్యాలయం నందు అభినందించారు. ఆత్మకూరు సిఐ శివ కుమార్, అమరచింత ఎస్సై సురేష్, ఐటి కోర్ కానిస్టేబుల్ మురళి అమరచింత కానిస్టేబుల్ లో పర్వతాలు, అరవింద్, పురుషోత్తము లను ఎస్పీ క్యాస్ రివార్డుతో పాటు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

లబ్ధిదారులకు పెండింగ్ రుణాలు విడుదల చేయాలి.

నవ తెలంగాణ- పానగల్



పెండింగ్ లో ఉన్న ఎస్టి కార్పోరేషన్ రుణాలు లబ్దిదారులకు తక్షణమే చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ అన్నారు. పెండింగ్లో ఉన్న గిరిజన కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు తరలివచ్చి వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం , బాలయ్య నాయక్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా 2020 నుంచి 20 24 వరకు 161 మంది గిరిజనులను రుణాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రుణాలు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు నాయక్, భాష నాయక్ జిల్లా నాయకులు శంకర్ నాయక్, గిరిజన సంఘం నాయకురాలు, నీలమ్మ శాంతమ్మ, హేమనాథ్ తదితరులు పాల్గొన్నారు


వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారుల దోపిడిని అరికట్టాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి బాల్‌రెడ్డి , ఎం పరమేశ్వర చారి, అన్నారు. సోమవారం నాడు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారస్తులు రైతుల నుండి పల్లి కొనుగోలు చేయకుండా తస్కారం చేయడం వల్ల ఆందోళనకు గురై రైతులు మధ్యాహ్నం నుంచి అనేకసార్లు రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో, ఆందోళన నిర్వహించారు, దీనికిగాను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ మహేష్ ,మార్కెట్ అధికారులు, రైతు సంఘం నాయకులు రైతులతో చర్చలు జరిపి మద్దతు ధర ఇచ్చే విధంగా కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా రాస్తారని విరమించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ. వ్యాపారస్తులు రైతుల నుండి కొనుగోలు చేయకుండా తాస్కారం చేయడం దారుణమని వ్యాపారస్తులు రైతుల కు సరైన మద్దతు ధర ఇవ్వకుండా చేస్తున్నారని గత వారం రోజుల నుంచి క్వింటాలు వేరుశనగకు 3000 నుండి 6000 రూపాయల వరకు మాత్రమే కొనుగోలు చేశారని వారన్నారు కార్యక్రమంలో రైతులు జంపయ్య యాదవ్, సిద్దయ్య, కురుమయ్య ,చిన్న నాయక్, తదితరులు ఉన్నారు.

పేదరిక నిర్మూలన పథకాల అమలుపై అవగాహన

నవతెలంగాణ వీపనగండ్ల.



పేదరిక నిర్మూలన పథకాల అమలుపై చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వి ,రజిని అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు వీపనగండ్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన పథకాల అమలుపై చట్టపరమైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసారి స్కూల్ ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి వి, రజిని హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు చిన్నారులు వృద్ధులు దివ్యాంగులు, ఎస్సీ ఎస్టీలు, ప్రకృతి వైపరీత్యాల బాధితులు మూడు వారికి లక్షల లోపు ఆదాయం ఆదాయం ఉన్నవారికి లోక్ లోక్ అదాలత్ ద్వారా ద్వారా న్యాయ స్థానాలలో ఉచిత న్యాయ సేవ అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్నారు. మహిళలు ఆర్థికంగా అందించడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని వాటిని మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా లాభం పడాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ఆడపిల్లలపైవివక్షత చూపకూడదని, బృణ హత్యలు గృహింస బాలికలపై దాడులు అత్యాచారాలు, కుటుంబ సమస్యలపై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాణి, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ జిల్లా ఇన్చార్జి సిడిపిఓ లక్ష్మమ్మ ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

దని యాప్ ద్వారా రెండు కోట్లు కాజేసిన ముఠా పట్టివేత

వనపర్తి రూరల్ : దని లోన్ యాప్ ద్వారా రెండు కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్ల మూట ను పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆన్లైన్ ఈ యాప్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ చేసి లోన్ సాంక్షన్ అయిందని ఇన్సూరెన్స్ ప్రాసెసింగ్ ఫీజు కింద కోట్ల రూపాయల టోపీ పెట్టారని ఆయన తెలిపారు. వనపర్తి టౌన్ చెందిన తోగుట రాజు 43 మెకానిక్ బాలానగర్ చెందిన ఇతనికి డిసెంబర్ 12న గుర్తు తెలయని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చిందని లోన్ ఇస్తామని ప్రాసెసింగ్, ఇన్సూరెన్స్ కొరకు డబ్బులు పంపించాలని, కొన్ని గంటలలో మీ అకౌంట్ లోకి డబ్బు జమవుతుందని నమ్మించి వారి దగ్గర నుంచి కొంత నగదును తీసుకున్నారు సమయం గడిచాక వారికి ఫోన్ చేయగా వార నుంచి తిరిగి పైసలు పంపించమని అనడంతో అనుమానంతో పోలీసులను ఆశ్రయించాడు, దీంతో పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఈనెల 5న ఏడు గురిని అరెస్టు చేశారు. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన సోడే కృష్ణ కుమార్ , అలియాస్ చింటూ తండ్రి నరసింహ, వయసు 23 వృత్తి డ్రైవర్,2. కొత్త ఆంజనేయులు 23 తండ్రి శ్రీనివాసులు వృత్తి జనుం పల్లి నితీష్ కుమార్ రెడ్డి వయసు 24 తండ్రి తిరుపతిరెడ్డి, ప్రవేట్ ఉద్యోగి 4. ఆగు పోగు మహేష్ 23 తండ్రి నడిపి మన్యం గాంధీనగర్ వృత్తి పెయిం టర్, 5. సోడే భాను 25 తండ్రి బాల పేరు గోపాల్పేట్ మండలం మున్న నురు గ్రామం, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి,6. దోసల నవీన్ కుమార్ రెడ్డి వయసు 26 తండ్రి వెంకట్ రెడ్డి పానగల్ మండలం మల్లేపల్లి గ్రామం ప్రైవేటు ఉద్యోగి, 7. మీ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి 26 తండ్రి దేవేందర్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కాలనీ గద్వాల్ ప్రైవేట్ ఉద్యోగి, వీరందరిని అరెస్టు చేసి విచారించడం జరిగిందన్నారు. ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం ఎస్సై ,డి సి ఆర్ బి ఎస్ ఐ రవి ప్రకాష్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ నగేష్, అభినందించారు

ఓటర్ జాబితా ప్రచురణ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్. ఆర్ 2025 లో భాగంగా అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ ఆర్ 2025 తుది ఓటరు జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన జాబితా అందరికీ సాఫ్ట్, హార్డ్ కాపీలను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ ఎస్ ఆర్ 2025 లో భాగంగా అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటర్ జాబితా ప్రకటించడం జరిగిందని తుది జాబితా ప్రకారం వనపర్తి నియోజకవర్గం లో మొత్తం 27 5 0 5 9 ఉన్నట్లు, వారిలో మహిళా ఓటర్లు 139008, పురుషులు 13 6 0 4 7, ఇతరులు నాలుగు గా ఉన్నారని అని తెలిపారు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తుది ఓటర్ జాబితాలను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయడంలో, చనిపోయిన వారిని డూప్లికేట్ ఓట్లను తొలగించడం లో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు, తాసిల్దార్లు రమేష్ రెడ్డి ,కిషన్, డిప్యూటీ తాసిల్దార్ పి నాగేందర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నిరంజన్, టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి గట్టు యాదవ్, బిజెపి పార్టీ నుంచి కుమారస్వామి, బీఎస్పీ నుంచి భరత్, ఎంఐఎం నుంచి రహీం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ- వీపనగండ్ల

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్ వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ పెంటయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు, గోవర్ధనగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు బస్వరాజ్ గౌడ్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి వైయస్ వెంకటయ్య, సంఘం వెంకటయ్య వెంకట్ రెడ్డి, కావలి మహేష్, గోపి, రాజు గోవర్ధన్ గిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి గట్టు రాజయ్య రఘు రెడ్డి గట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ బాధితులతో పురపాలకవర్గం సమావేశం

నవ తెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో రోడ్డు విస్తరణ బాధితులతో మున్సిపల్ పాలకవర్గం సోమవారం పుర కార్యాలయంలో సమావేశం అయ్యారు. వనపర్తి రోడ్డు విస్తరణ లో ఇల్లు కోల్పోయిన భాదితులతో జరిగిన కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయి మాట్లాడుతూ వనపర్తి రోడ్డు విస్తరణ లో ఇల్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారంగా డబల్ బెడ్రూమ్ ఇల్లు, లేదా ఓపెన్ ప్లాట్ లలో ఏదో ఒకటి ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు విస్తరణకు అడ్డుగా మిగిలి ఉన్న ఇళ్లను తొందరగా తీసివేయుటకు సహకరించి పెబ్బేరు అభివృద్ధి కి తోడ్పడగలరాని కోరారు. ఇ కార్యక్రమం లో వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు చిన్న ఎల్లరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు రోడ్డు విస్తరణ బాధితులు పాల్గొన్నారు.

విద్యార్థిని ప్రశంసించిన ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ- పెబ్బేరు

సాంఘిక శాస్త్ర ఫోరం వనపర్తి జిల్లా నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షల్లో పెబ్బేరు మండలం కంచిరావు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ సిద్ధు స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, నారాయణరెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, వేంకటేశ్వర్లు,అనురాధ, రాజేష్ బాబు, సాయి రేణు, కృష్ణవేణి చంద్రశేఖర్, భాస్కర్, శేఖర్ తదితరులు జ్ఞాపికతో పాటు నగదు ప్రోత్సాహకం అందజేసి అభినందించారు. ఈ నెల 21 న హైదరబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చేస్తున్నందుకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ . రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రైతు భరోసా కింద 12,000 ప్రకటించడం భూమిలేని నిరుపేదలకు 12000 రూపాయలు కేటాయించడంపై ఆశ్రమ వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు ,పరమేష్, తులసి రాజు, విజయలక్ష్మి, గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి కింద వ్యక్తి మృతి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం మారెడ్ పల్లి వాగు రైల్వే బ్రిడ్జి దగ్గర వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.సోమవారం నాడు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మదనాపురం కొన్నూర్ గ్రామాల మధ్య ఉన్న రైల్వే బ్రిడ్జి దగ్గర వనపర్తి జిల్లా కేంద్రం బండార్ నగర్ కి చెందిన ఆనంద్ గౌడ్ తండ్రి బలరాం గౌడ్ చనిపోయినట్లు వెల్లడించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మృత దేహన్ని వారికి అందించినట్లు సూచించారు.

రోడ్డు విస్తరణ పనుల్లో పక్షపాతం సరికాదు

-విస్తరణ పనులను ఆపిన బాధితులు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో వనపర్తి రోడ్డు విస్తరణ పనులలో పక్షపాతం సరికాదని విస్తరణ బాధితులు ఆందోళన చేశారు. సోమవారం విస్తరణ పనులను బాధితులు అడ్డుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం పనులు చేస్తున్నారని ఒకచోట 40 ఫీట్లు మరోచోట 33 ఫీట్లు వెడల్పు చేస్తూ పక్షపాతం చూపుతున్నారని బాధితులు ఆరోపించారు. అందరికీ సమాన న్యాయం జరిగేలా ఒకటే విధంగా కొలతలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు స్థలాలు కేటాయించాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అందరికీ ఒకేలా న్యాయం జరగకపోతే విస్తరణ పనులను అడ్డుకుంటామని బాధితులు హెచ్చరించారు. కార్యక్రమంలో రోడ్డు విస్తరణ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం | జనవరి 07. 2025 | www.navatelangana.com

నేడు జిల్లా కలెక్టర్ పర్యాటక ప్రదేశాల సందర్శన.

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

నేడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కొల్లాపూర్ మండల కేంద్రంలో గల మల్లేశ్వరం ఐల్యాండ్,అమరగిరి ఐ ల్యాండ్, సోమశిల గ్రామాలలో పర్యటించనున్నరని అధికారులు తెలిపారు. మంత్రి జూపల్లి కృషితో కృష్ణానది తీర గ్రామాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, కొల్లాపూర్ మండల ఎమ్మార్వో పెంట్లవెల్లి మండల ఎమ్మార్వో ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని బాణాల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పరాటా పోటీల్లో ప్రత్యేక సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాణాల విద్యార్థులు తేదీ 5 -1 -2025 ఆదివారం రోజున మొదటి నేషనల్ లెవెల్ కరాటే కుంపు, ట్రైక్వాండో ఛాంపియన్షిప్ 2025 సంబంధించి హైదరాబాదులోని జీడిమెట్లలో నిర్వహించిన, పోటీలలో ఆశ్రమ పాఠశాల బాణాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి చరణ్ 8 వ తరగతి, గణేష్ 8వ తరగతి మొదటి స్థానంలో, ఉదయ్ కుమార్, ఆంజనేయులు , జగన్ ద్వితీయ స్థానంలో బహుమతులు గెలుపొందారు.కరాటే మాస్టర్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య మరియు ఉపాధ్యాయ బృందం సహకారంతో వారికి హైదరాబాదును పంపడం జరిగినది. అందులో మా పాఠశాల విద్యార్థులు ప్రతిభా కనపరచడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చింది.మా పాఠశాల విద్యార్థులకు గత మూడు నెలల నుండి కరాటే మాస్టర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు కుంపు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో అనేక రకాల మేలుకొలు నేర్పించి విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపినందుకు మా పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. పాఠశాల తరపున వారికి సన్మానించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి..

- ఎంపీడీవో కృష్ణయ్య.

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. సోమవారం ఊరుకొండ మండలంలోని ముచర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల నర్సరీలను సందర్శించి.. అనంతరం యుపిఎస్ ముచర్లపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యానైపుణ్యాలను విద్యార్థులచే ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల పాఠ్యంశాలను చదివించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు పరిష్కారం కొరకు పంచాయతీ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించామని తదుపరి రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సూపర్ చెక్ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించడమే మా లక్ష్యం

నవతెలంగాణ తాడూరు

ఎస్సీ వర్గీకరణ సాధించడమే మా లక్ష్యం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కలిసి పని చేస్తాం తాడూరు మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో సోమవారం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన లక్ష డబ్బులు కార్యక్రమానికి విజయవంతం చేయడం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుట విజయ్ సీనియర్ నాయకులు గడ్డం మాసన్న ఐతోల్ లక్ష్మయ్య బాల వెంకటయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు అనువైన తీర్పు ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని హైదరాబాదులో నిర్వహించిన లక్షల డప్పుల కార్యక్రమానికి మండల జిల్లా వ్యాప్తంగా మాదిగ జాతి ముద్దుబిడ్డలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం తమ బాధ్యత నిర్వహించవలసిన అవసరం వచ్చిందని అన్నారు అందుకు ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనున్న లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఇంటికి తాళం పెట్టి యావత్తు మాదిగ జాతి మొత్తం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తమ విధిగా హాజరుకావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డప్పు రవి రమేష్ హుస్సేన్ యువ నాయకులు ఎర్రోళ్ల రాజు భీమయ్య గడ్డం అంజనేయులు గిరి తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌కు రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్

-కరస్పాండెంట్, మండల ప్రజల అభినందన

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం శివకుమార్ ఆదివారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 05 కిలోమీటర్ల నడక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని మరియు హ్యామర్ త్రోలో రజత పథకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్కే.లక్ష్మారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పథకాన్ని సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం శివ కుమార్ ని కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, మండల ప్రజలు, అధికారులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే కార్తీక్ కుమార్, ఉపాధ్యాయులు ఎండి పాష, కిషోర్ మహారాజు తదితరులు పాల్గొన్నారు.

రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని వినతి..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామానికి మండల కేంద్రం నుండి బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ గ్రామానికి చెందిన యువకులు సోమవారం డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. రాచూర్ - వెల్దండ గ్రామాల మధ్య ఉన్న సుమారు 7 కిలోమీటర్ల మట్టిరోడ్డును బీ టీ రోడ్డుగా నిర్మించాలని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటివరకు మా గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం అందడం లేదని వారు వినతిలో పేర్కొన్నారు. మా గ్రామ ప్రజల చిరకాల స్వప్నం అయినా బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు వెచ్చించి మట్టి వేసిన వర్షాల కారణంగా అది ప్రతి సంవత్సరం కొట్టుకోవడం జరుగుతుంది వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకుని గ్రామానికి శాశ్వత బీటీ రోడ్డు నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ రెడ్డి, శివశంకర్ , మల్లయ్య , సుభాష్ తదితరులున్నారు.

పాఠశాల భవనాలను ప్రారంభం

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

పిల్లలకు కుటుంబమే మొదటి బడి. తల్లిదండ్రులే తొలి గురువులు. వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకమని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో రూ. 40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ భవనాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన చర్చిద్దాం విద్యార్థుల భవిష్యత్ కోసం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. పిల్లల ఉన్నత చదువులు, వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం పరంగా చేయాల్సింది ఎంటీ?, మీరేం చేయాలో సలహాలు సూచనలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.తదనంతరం విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. త్రిభుజ, వృత్త వైశాల్యాన్ని ఎట్లా కొలుస్తారని విద్యార్థులను ప్రశ్నించారు. అందరి ఆలోచన ధోరణులు మారాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఉద్ఘాటించారు. సమయపాలన, సరియైన ప్రణాళికలతో చదువుల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. సాంకేతికతను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు.

తమ్ముడి పై అన్న దాడి

నవతెలంగాణ- అచ్చంపేట

ఆస్తి పంపకాలపై తమ్ముడిపై అన్న దాడి చేసిన సంఘటన అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బొమ్మనపల్లిలో దారుణ చోటుచేసుకుంది.అర్జున్, రేనయ్యలు, ప్రదీప్ లు అన్నదమ్ములు రేనయ్య తమ్ముడు అర్జున్ మీద ఆస్తి పంపకాల విషయంలో మనసులో కక్ష పెట్టుకున్న రేనయ్య సోమవారం ఉదయం ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్జున్ పై కత్తితో దాడి చేశాడు. కత్తితో దాడి చేశాడు. పక్కనే ఉన్న అర్జున్ భార్య అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి వెంటనే అర్జునుని అచ్చపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. వైద్యం అచ్చంపేట ఆస్పత్రికి నా జిల్లా ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో అర్జున్ కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సిద్దాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారదర్శక పాలనకు జర్నలిజం ఆయువుపట్టు: ఎమ్మెల్యే

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



పారదర్శక పాలనకు జర్నలిజం ఆయువు పట్టు. అవినీతి అక్రమాలను ఎప్పటి కప్పుడు తమ రచణల ద్వారా చెప్పి ఇటు ప్రజలకు అటు నాయకులకు కనువిప్పు కల్గించేలా పత్రికలు పనిచేస్తాయని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ 2025 క్యాలండర్‌తో పాటు దినచర్య డైరీని ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...పత్రికల పాత్ర మారుతున్న సమాజానికి అనుగుణంగా తన పాత్ర పోషిస్తూ... స్వచ్ఛ పాలన అందించడానికి దోహదం చేస్తుందన్నారు. సమాజంలో బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థుల పట్ల దాడులకు పాల్పడుతున్న సందర్భంగా పత్రికలు వారికి అండదండలు ఇవ్వడం అహ్వానించ పరిణామం అన్నారు. పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులు రాజకీయాలకు అతీతంగా నిజాలు నిర్భయంగా రాసి పత్రికా రంగానికి మరింత వన్నె తీసుకరావాలని ఆయన సూచించారు.

సింగోటం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి ,
- 14 నుంచి 21 వరకు లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు,

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రాల నుండి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి,ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు.ముందుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.వేద పండితులు మంత్రికి ఆశీర్వాదములను అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈనెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు సింగోటంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తో కలిపి అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో, జిల్లా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుగంగా వ్యవహరించాలని ఏమాత్రం లోటుపాట్లు, పొరపాట్లు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.జాతరకు తరలి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, సూచించారు. జాతరలో పారిశుధ్యం,, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,జాతర ప్రాంగణంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులను ఆదేశించారు. . జాతరకు ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి తొక్కిసలాట, ఇబ్బందులు తలెత్తకుండా బ్యారీకేడ్లను ఏర్పాటు చేయాలని జాతర సమయంలో కరెంట్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేసుకోవాల్సిందిగా మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులకు సూచించారు. దీంతో పాటు అన్ని శాఖల అధికారులు జాతరలో ఏమైనా అవసరాలు, ఇబ్బందులు ఉంటే ఇప్పటి నుంచే వాటిని సరి చేసుకోవాలని మంత్రి అధికారులకు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు సమయం సమీపిస్తుండడంతో దేవాదాయ, ఇతర అధికారులు అంతా సన్నద్ధం చేసుకోవాలని జాతరలో పారిశుధ్యం, అనంతరం రెవె న్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ఎక్సైజ్, అగ్నిమాపక, వైద్యారోగ్యశాఖ అధికారులతో శాఖల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... సింగటం జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆదనపు కలెక్టర్ దేవ సహాయం, రామ్ మోహన్ రావు, ఆర్డీవో బన్సిలాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత: కలెక్టర్

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ నల్లమల అడవి ప్రాంతంలోని మల్లేశ్వరం, అమరగిరి ఐలాండ్ లను టూరిజం లాంచ్ లో ప్రయాణించి పర్యటక ప్రదేశాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కొల్లాపూర్ ప్రాంతంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో సుందరమైన పర్యాటక ప్రదేశాలను గుర్తించేందుకు టూరిజం శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ తహసీల్దార్,విష్ణు వర్ధన్ రావు,పెంట్లవెల్లి తహసిల్దార్ జయంతి చంద్ర శేఖర్ , టూరిజం జిల్లా అధికారి కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద తల్లిదండ్రులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు కొండంత అండ: మంత్రి జూపల్లి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

నిరుపేద తల్లిదండ్రులకు వయసు వచ్చిన ఆడపిల్లల వివాహాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి కొండంత అండగా ఉంటుందని ఎక్సైజ్ పర్యాటకశాఖ సాహసూత్ర శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం లో మంత్రివర్యులు జూపల్లి కృష్ణా రావు సోమవారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ పాలనతో, పాలనతో మంత్రులకు గాని, ఎమ్మెల్యేగా గాని కనీసం నియోజకవర్గంలొ ని సమస్యలను చెప్పుకునే అర్హత కూడా లేకుండా గడీల పాలన సాగించిందని, కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేసినందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరంకుశ పాలన ఉండదని, ప్రజా ప్రభుత్వమే పాలన చేస్తుందని వారి అభిప్రాయాల మేరకు ప్రభుత్వం పనిచేసే రాష్ట్ర ప్రయోజనాలకు కృషి చేస్తుందని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం తాను ఇచ్చిన వాగ్దానాలను దశల వారిగా నెరవేస్తూ పోతుందని. గతంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పుట్టిన బిడ్డ నడవడానికి సమయం పడుతుందని గొప్పలు చెప్పిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై మోపలేని రుణాన్ని ఉంచిందని దాని అప్పులు కడుతూ ఇచ్చిన వాగ్దానాలు దసరా వారిగా నెరవేరుస్తుందని దీని ని రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. అనంతరం పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, తాసిల్దార్ జెకె మోహన్, ఆయా గ్రామాలమాజీ ప్రజా ప్రతినిధులు మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు మిగిలిపోయిన కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రతినిధులు, , మాజీ ఎంపిటిసి యువ నాయకుడు దండు నరసింహ, మాజీ వెన్న చర్ల పీటీసీ డి రవికుమార్, గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వాడు మెంబర్లు, వారితోపాటు, మండలాలు సింగల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు, సింగల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య మద్దని కర్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉప్పరి మోహన్,వి. బాలింగ చారి, బై రాముడు, జంగం ఉన్నారు.

రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ పెంట్లవెల్లి



రైతు భరోసా ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని మాట తప్పిన రాష్ట్ర సర్కార్, రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి, భూమిలేని నిరుపేదలకు 12,000 ఇవ్వాలి, రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలి. సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి, అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ జయంతికి అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం ముగిసి యాసంగి కాలం వచ్చిన ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా చెల్లించకుండా అనేక రకాల అడ్డంకులు కల్పిస్తూ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.ఎన్నికలకు ముందు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అసంపూర్తిగా ఉన్నాయని ఆయన అన్నారు. కేవలం మహిళల ఫ్రీ బస్సు కల్పించి గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన వానాకాలం యాసంగికాలం రైతు భరోసా ఒక్కొక్క రైతుకు 30 వేల రూపాయల చొప్పున చెల్లించవలసి ఉండగా ఎకరాకు 6000 చెల్లిస్తామని నిన్న క్యాబినెట్ సమావేశాల్లో చెప్పడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. అందులో భాగంగా రైతు భరోసా కు రైతులను దరఖాస్తు చేసుకోమనడం రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను నమ్మకం లేని వ్యక్తులుగా చూడడం సరైన నిర్ణయం కాదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కౌలు రైతులకు 12000 ఇస్తామని ప్రకటించి ఎటువంటి నిబంధన నియమాలు చెప్పకపోవడం కేవలం ప్రకటనలు చేసి ప్రజలను పక్కదోవ పట్టించడమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం రైతులకు ఎకరాకు 15000 రైతు భరోసా చెల్లించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులను చేరదీసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్ సిపిఎం మండల నాయకులు ఎస్ హనుమంతు, తిమ్మస్వామి, గోవిందమ్మ, రామస్వామి, లక్ష్మణ్, శంకరమ్మ, ఓంకార్ అమ్మ, ఈశ్వరమ్మ, మద్దిలేటి, మహబూబ్, రాముడు, నాగయ్య, ఖాదర్ బి,తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరాకు 15000 ఇవ్వాలి

నవతెలంగాణ - బల్మూరు



తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని ఎకరాకు 7500 చొప్పున చెల్లిస్తామని చెప్పి 6000 ఇవ్వడం రైతులకు మోసం చేయడమే అవుతుందని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆరోపించారు రైతు భరోసా ఎకరాకు 7500 చొప్పున సంవత్సరానికి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బల్మూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మూడవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం ముగిసి యాసంగి కాలం వచ్చిన ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా చెల్లించకుండా అనేక రకాల అడ్డంకులు కల్పిస్తూ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అసంపూర్తిగా ఉన్నాయని ఆయన అన్నారు కేవలం మహిళల ఫ్రీ బస్సు కల్పించి గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన వానాకాలం యాసంగికాలం రైతు భరోసా ఒక్కొక్క రైతుకు 30 వేల రూపాయల చొప్పున చెల్లించవలసి ఉండగా ఎకరాకు 6000 చెల్లిస్తామని నిన్న క్యాబినెట్ సమావేశాల్లో చెప్పడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు అందులో భాగంగా రైతు భరోసా కు రైతులను దరఖాస్తు చేసుకోమనడం రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను నమ్మకం లేని వ్యక్తులుగా చూడడం సరైన నిర్ణయం కాదని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి లాల్ మహ్మద్, గ్రామ కార్యదర్శి బాబర్, నాయకులు ఆంజనేయులు, కృష్ణయ్య ఆజాం, షరీబా రజియా బేగం, కృష్ణ నాయక్, ఆసిఫ్ పర్వతాలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలందరికీ ఆర్థిక సాయం అందివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహ

నవతెలంగాణ- మహబూబ్నగర్ డేస్క్



జిల్లాలోని భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా గ్రామసభల ద్వారా లబ్దిదారులు ఎంపిక చేసి ప్రభుత్వం సంవత్సరానికి ఒకేసారి 12వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సభ ల ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేసి ఒకే సారి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పొలంలో కూలీలు రెక్కలు ముక్కలు చేసుకొని ఈ దేశంలో ఉండేటు వంటి అందరికీ ఆహార దయనాలు పండిస్తుంటే కూలీలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు.వ్యవసాయ కార్మికులకు లేకుంటే తిండి గింజలు ఉత్పత్తి కావని అన్నారు.విధి విధానాలు రూపొందించి పథ కాన్ని అమలు చేయాలని కోరారు.రేషన్ కార్డులు, పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంటి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ 5లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు .ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా నాగరాజు, బిచ్చన్న, రాజు, కాశన్న, సత్యనారాయణ, కిల్లె నగేంద్రం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

చుక్కారెడ్డి పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ అచ్చంపేట



బల్మూర్ మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ సంబంధించిన నల్లచెరువు నీళ్లతో నిండుగా ఉంది. ఎవరికి తెలియకుండా నిబంధనలకు విరుద్ధంగా చేరువు తూమ్ ను ద్వారా నీళ్లను వృధాగా వదిలిన చుక్క రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. గ్రామస్తులు మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నల్ల చెరువు కింద 100 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువుపై వంద మంది మత్స్యకారులు జీవనోపాధిపై ఆధారపడి ఉన్నారు. శిఖం భూమి పూర్తిగా నీళ్లతో నిండిపోయింది. గత 20 ఏళ్లుగా శిఖం భూమి ని గ్రామానికి చెందిన చుక్క రెడ్డి. అక్రమంగా ఇరిగేషన్ శాఖ నిబంధనలకు సిద్ధంగా సాగు చేసుకుంటున్నాడు. చెరువు నీళ్లను ఖాళీ చేస్తే.. భూమి సాగు చేసుకోవచ్చని చుక్కారెడ్డి వ్యక్తిగత స్వార్థంతో చెరువు నీళ్లను తుమ్ ద్వారా నీళ్లను వృధాగా బయటికి వదులుతున్నాడు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు గ్రామ స్తులు , మత్స్యకారులు తెలిపారు. ఈ విషయం పైన ఇక అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని తూమును మూగించాలని వారు డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కేశవులు భార్య శివలీల గత కోన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిత్రనాథ్(రాకేష్) సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో సోమవారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి జి.వి రమేష్, డాక్టర్ శ్యాంసుందర్ ,విజయ డైరీ అధ్యక్షులు కున దశరథం, రాఘవ రెడ్డి, మాజీ సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పబ్బ చక్రవర్తి గౌడ్, వెంకట్ రెడ్డి, పాడి రైతులు , పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, ఫనిందర్ రెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ లక్ష్మయ్య, గోపాల మిత్ర బాలు, మొగులయ్య సాయిబాబా, విజయేందర్ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో సాంకేతిక విజ్ఞానం అవసరం

నవతెలంగాణ వెల్దండ

నేటి సమాజంలో ప్రతి విద్యార్థికి సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞానం అవసరం ఉందని మండల కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్ర లో భాగంగా ఏడోడ్ వాజస్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ , 3%ం% ప్రింటింగ్స్ , సౌర మండల దృశ్యాలు అలెక్స, స్టాటిక్ ఎలక్ట్రీస్ తదితర విషయాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు చిత్తరంజన్ దాస్ , అనిల్ , ఏడోడ్ వాజస్ డైరెక్టర్ మధులాష్ , టీం సభ్యులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా తలసాని అనిల్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. సోమవారంఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన మాద్గుల రాములు(55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతి చెందిన విషయం స్థానిక రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు తలసాని అనిల్ రెడ్డి మృతునీ కుటుంబానికి తన వంతు సహాయముగా 5వేల ఆర్థిక సాయం మరియు హైదరాబాద్ వాస్తవ్యులు నాయిని హైమావతి యాదగిరి రెడ్డి 5వేలు మొత్తం 10వేలు మృతిని చిన్న కుమారుడైన శివ రాజేష్ కి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కటికం రాజు గౌడ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, లక్ష్మయ్య, మహేష్, భాస్కర్, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో మేకలు మృతి

నవతెలంగాణ- బిజినేపల్లి

విద్యుత్ ఘాతానికి గురై మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జంగం నాగయ్య అనే మేకల కాపరి తన మేకలను తీసుకొని లేపడానికి వెళ్లిన క్రమంలో అదే గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనే రైతు పొలంలో ఇనుప విద్యుత్ స్తంభం ఉండడంతో మేకలు విద్యుత్ స్తంభానికి తగలడంతో కరెంటు సరఫరాయి రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు వీటి విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని రైతు జంగం నాగయ్య లబోదిబ్బమంటూ వాపోయారు మేకలే జీవనాధారంగా జీవిస్తున్న తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

గిరిజనులకు సికిల్ సెల్ రక్త పరీక్ష తప్పనిసరి

నవతెలంగాణ- బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచారం సేకరణకు ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన రిజిస్టర్ ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా తమ పరిధిలోని గ్రామాలు, గిరిజన తండాల నివాసం వాసుల పూర్తి ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటా వెళ్లి సేకరించాలని, లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు సోమవారం నాడు గ్రామ సమాచార రిజిస్టర్లు పంపిణీ లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి నారాయణస్వామి చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన గ్రామ ఆరోగ్య రిజిస్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తిగా సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను సేకరించి నమోదు చేయవాలన్నని ఆయన వారికి సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామాలు గిరిజన తండాల్లోని ప్రతి ఒక్కరు సహకరించి పూర్తి స్థాయి సమాచారం అందించాలని కోరారు. విలేజ్ హెల్త్ రిజిస్టర్ లో సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని అంతర్జాలంలో ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తామని అన్నారు.ముఖ్యంగా గ్రామాలు లట్టుపల్లి, మంగనూర్,గంగారం, గౌరారం,ఎర్ర కుంట తండా, లట్టుపల్లి గిరిజన తండాలు,గౌరారం గిరిజన తండాలు,గంగారం గిరిజనతాండాలలో ప్రతి ఆశ ఇంటింటా వెళ్లి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కార్యకర్త,గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు,పెద్దలు, స్వచ్ఛంద సంస్థల వారి సహకారం అవసరమైన వారు పొందాలని సూచించారు.గిరిజన లందరికీ సికిల్ సెల్ రక్త పరీక్షలు ప్రత్యేకంగా గిరిజన తండాల్లో ప్రత్యేక శిబిరాల ద్వారా నిర్వహించాలని సూచించారు.రక్తపరీక్ష చేయించుకున్న వారికి రిజల్ట్ తెలియజేస్తూ ప్రత్యేకమైన కార్డును ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. తండాలలో సికిల్ సెల్ రక్త పరీక్షలకు గిరిజనులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి,పర్యవేక్షకులు బాలమని,శశికళ, ఆరోగ్య కార్యకర్తలు జి.నగేష్, అబ్దుల్ సలీం, టి.యాదగిరి,బొజ్జమ్మ, హెలెన్,జాకీయ బేగం, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

విధిగా హెల్మెంట్ ధరించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 1-1-2025 నుంచి 31-1-2025 వరకు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల రోజుల పాటు జిల్లా పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా పరిధిలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరం అని హెల్మెట్ ధరించడం తప్పనిసరి కాకుండా మీ భద్రతకు అవసరమని గుర్తించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ గాయాలు అయితాయని హెల్మెట్ లేకపోతే తలకు గట్టిగా తగిలినప్పుడు ప్రాణ నష్టం జరిగే అవకాశాలుంటాయని, వీటి వల్ల జీవితం శారీరక లేదా మానసిక సమస్యలు ఎదురవవచ్చని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రోడ్డు భద్రతా నియమాలకు విరుద్ధమని, అందుకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. హెల్మెట్ భారంగా కాకుండా భద్రత కొరకు ధరించాలని సూచించారు. త్వరలో పేట జిల్లా పరిధిలో ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగంపై స్పెషల్ డ్రైవ్స్ (ప్రత్యేక తనిఖీలు) నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

మెడికల్ బిల్లులు మంజూరు చేయాలి

- పీఆర్‌టీయూ టీఎస్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులను క్రమ పద్ధతిలో మంజూరు చేయాలని పీఆర్‌టీయూ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, పేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేంద్రకర్, రఘువీర్, జనార్దన్ తదితరులు నారాయణపేట జిల్లా మెడికల్ బోర్డు ప్రిన్సిపాల్ రామ్ కిషన్ , మెడికల్ బోర్డు మెంబర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఉద్యోగుల స్వతః లేదా కుటుంబంలో ఎవరికైనా అత్యవసర చికిత్స పరిస్థితులలో వేలకు వేలు ఖర్చులను భరించి చికిత్స పొందిన అనంతరం మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకొని కాస్త ఆర్థిక ఇబ్బందులలో ఉపశమనం పొందుటకు మీ వంతు సహకారం అందించాలని, మీ దృష్టికి వచ్చిన రకరకాల మెడికల్ బిల్లులను ఆయా క్రమ పద్ధతిలో మంజూరు చేస్తూ పెండింగ్ బిల్లులను క్లియరెన్స్ చేయాలని కోరారు. వారు స్పందిస్తూ తప్పకుండా వీలైనంత త్వరగా ఉన్న పెండింగ్ బిల్లులను క్లియరెన్స్ చేస్తామని సంఘ బాధ్యులకు హామీ ఇచ్చారు.

మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి


- ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎఐయుకెఎస్)జాతీయ కమిటీ పిలుపులో భాగంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) మండల అధ్యక్షుడు బండమీది రాములు అధ్యక్షతన సోమవారం మద్దూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు మాట్లాడుతూ బీజేపీ పార్టీ 2014, 2018లో కేంద్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసులకు అనుకూలంగా మద్దతు ధరలు రైతు పెట్టుబడి పై 50 శాతం (C%2+50) కలిపి ధర నిర్ణయిస్తామని హామీ ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చారన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశ రైతాంగము హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల రైతులు 13 నెలలు గా ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రపంచం కనివిని ఎరుగని రీతిలో ఉద్యమాన్ని నిర్మిస్తే ఆ ఉద్యమానికి తలొగ్గిన సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి కార్పొరేట్ వ్యవసాయం చట్టాలను వెనక్కి తీసుకొని రైతు సంఘాల డిమాండ్ అయిన మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేస్తామని ఉద్యమ సందర్భంగా రైతులపై నమోదైన కేసులను రద్దు చేస్తామని, ఉద్యమ సందర్భంగా మరణించిన అమరులైన రైతు కుటుంబాలను ఆదుకుంటామని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా మళ్లీ దొడ్డిదారిన కార్పొరేట్ చట్టాలను అమలు చేసే రకంగా కేంద్ర ప్రభుత్వం పూను కుంటుందని, ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం రైతు ఉద్యమ నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లే వాల్ నవంబర్ 26 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తు ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న రైతు సంఘాలతో ఎలాంటి చర్చలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ. 12 వేలు ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేయడం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా హామీలలో కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు రూ.15వేల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని, రెండు లక్షల రూపాయల రుణామ ఇంకా రాష్ట్రంలో మిగిలిన 16 లక్షల మందికి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం 2006 సమగ్రంగా అమలు చేయాలి. పోడు, పోరంబోవు భూములకు పట్టాలు ఇవ్వాలి. 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా ప్రభుత్వ అవసరాల రీత్యా సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 200 రోజులు కూలి కల్పిస్తూ రోజుకు రూ. 600లు కూలి చెల్లించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మహేష్ గౌడ్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) నాయకులు హనుమప్ప, సాయిలు, హనుమంతు, పాండు, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్, పీ వై ఎల్ జిల్లా నాయకులు కాశి, రైతులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పగిడి మారి గ్రామంలోని నర్సరీని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సత్యప్రకాష్ సోమవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన సీనియర్ మీట్ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ నర్సరీ లో మొక్కలు పెంచడానికి ఎన్ని ప్యాకెట్లు విత్తనాలతో నింపి పెట్టారని తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం నర్సరీలో పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆసిఫా . సీనియర్ మేట్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని మద్దెలబండ శివారులోని కనిగల వాగులో పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నందీకర్ తెలిపారు. పేకాట ఆడు తున్న స్థావరానికి పోలీసులు చేరుకొని పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కొంతమంది పరారైనట్లు తెలిపారు. వారినుంచి మూడు సైకిల్ మోటార్లు , నగదు స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరి ంచాలని కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని, పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ. వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్య ంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట జరిగిన ధర్నాలో కార్మికుల ఉద్దేశించి వారు ప్రసంగించారు . సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంలో ఉంచి వారిని పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడీకి గురి చేయడం సరైనది కాదని విమర్శించారు. గత ప్రభుత్వం పీఆర్సీ లో మినిమం బేసిక్ పేను చెల్లించే విధానాన్ని అమలు చేయకుండా జీవో నెంబర్ 60 తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. కేటగిరీల వారీగా కనీస వేతనం రూ.19,000 ,22,500, 32 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవేమీ అమలు చేయడం లేదని గత ప్రభుత్వ ధమన నీతికి నిదర్శనమని విమర్శించారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండవ పిఆర్సి లో నైనా కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి, మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు అమలు చేయాలని కోరారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు కె సాయిలు, జాకీర్ హుస్సేన్, కర్రెం కృష్ణ మట్లా డారు. పనిచేసే సమయంలో కార్మికులకు ఎలాంటి రక్షణ కవచాలు ఇవ్వకపోవడం వలన ప్రమాదాల బారిన పడుతున్నారని, పారిశుద్ధ కార్మికులు అనారోగ్య పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాద బారిన పడి చనిపోతున్న కార్మికుల కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం అందడం లేదని కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవడం లేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వాలు పెడచెవి న పెడు తున్నాయని, శాశ్వతమైన పనులకు శాశ్వత కార్మికులనే నియమించాలన్న రాజ్యాంగం మూల సూత్రాలను కూడా ప్రభుత్వాలు పాటించడం లేదని విమర్శించారు. కార్మికులకు రెయిన్ కోర్టు,చలికి స్వెటర్స్ తదితర రక్షణ కవచాలు ఏవి కూడా ఇవ్వడం లేదని , వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరణిస్తే అంత్యక్రియలు ఖర్చులు రూ 30 వేలు ఇవ్వాలని , మరణించిన కార్మికుడు కుటుంబంలో బేషర తుగా మున్సిపాలిటీలో అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రతి పట్టణం ప్రతి గ్రామము శుభ్రంగా ఉండాలంటే మున్సిపల్ కార్మికులు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పనే కారణమని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వము సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని ధర్నా శిబిరానికి వచ్చిన తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ కు అందజేశారు. ఈ ధర్నాలో, నారాయణపేట మున్సిపాలిటీ యూనియన్ నాయకులు గణేష్ అశోక్, మక్తల్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు జీ. కురుమూర్తి, కె.అనిత గిరి, మారెప్ప తదితరులతోపాటు 50 మంది ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

రైతు భరోసా రూ. 15వేలు చెల్లించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్ . తిరుపతయ్య






నవతెలంగాణ - మరికల్

కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్ . తిరుపతయ్య ఆధ్వర్యంలో సోమవారం మరికల్ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తిరుపతయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో ప్రకటించిన విధంగా రైతులకు రైతు భరోసా రెండు పంటలకు రూ. 15000లకు గాను రూ.12000 వేలకు కుదించడం రైతులకు అన్యాయం చేయడమే తప్పా మరొకటి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఎలాంటిదో రైతు భరోసాతో అర్థమవుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంక్రాంతి పండుగకు రైతు భరోసా అకౌంట్లో జమ చేస్తామని అసెంబ్లీలో చెప్పి ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేష్ జనవరి 26న అని మాట మార్చడం కాలయాపన చేయడమే తప్పా రైతులకు మేలు చేసే ఆలోచన లేదన్నారు. మాజీ ఉప సర్పంచ్ వీరభసంత్ మాట్లాడారు. సంక్రాంతి పండుగకు రెండు సీజన్లకు సంబంధించిన రైతు భరోసా ఇవ్వాలన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో మండల కేంద్రాలలో బీ ఆర్ఎస్ గెలవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవికుమార్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, కొండారెడ్డి, అశోక్ కుమార్, రామస్వామి, కానుగంటి నారాయణ, ఎలిగేళ్ల మాజీ ఎంపీటీసీ హనుమంతు, ఎండీ హుస్సేన్, సీమ మాసన్న, మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

రైతు భరోసా ఎకరాకు రూ.15000లు అమలు చేయాలని రైతు సంఘం మండల నాయకులు జోగు శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని నిల్ గుర్తి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీని అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ నాయకులు ఉప్పరి శాంతన్న, కురువ బుగ్గప్ప, తోక శంకరప్ప, ఉగ్ర నరసింహ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలి : ఏఐయూకేఎస్



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జాతీయ కమిటీ పిలుపులో భా గంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం నారా యణపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నారా యణపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమ వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) మండల కార్యదర్శి అంగడి బాలకృష్ణ, జిల్లా నాయకులు ఏ.రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో దారిద్రం, పేదరికం విలవిల లాడుతున్నదని, ముఖ్యంగా వ్యవసాయంపై ఆధా రపడి గ్రామీణ ప్రాంతంలో జీవిస్తున్న చిన్న, సన్న కారు రైతుల దుస్థితి దీనంగా మారిందన్నారు. 40 శాతం గ్రామీణ ప్రజలు 56 శాతం మహిళలకు తిండికి భద్రత లేదన్నారు. వ్యవసాయంలో వచ్చే సంక్షోభాల వల్ల చాలామంది ఉపాధి కోల్పోయి యువకులు పల్లెలు వదిలి పట్టణాలకు బతుకు దెరువుకై వలస వెళు తున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు ఎస్ఆర్ఈజీఎస్ కింద సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజుకు రూ. 600ల కూలి చెల్లించాలన్నారు. రైతు భరోసా రూ. 15వేల నుంచి రూ. 12 వేలకు కుదిం చడం సరికాదని, రెండు పంటలకు రూ.15వేలు వెంటనే రైతు ఖాతాలో జమచేయాలన్నారు. అనం తరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అమరేంద్ర కృష్ణకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి వెంకట్రాములు, ఎం హనుమంతు, అశోక్, సాయిలు, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నర్సింలు, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శి టి. రాములు, అంజి,గణేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయి కుమార్, లాలు, రైతులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

సాగు భూములకు రైతు భరోసా ఒకేసారి రూ. 15వేలు ఇవ్వాలని , రెండు లక్షల రుణమాఫీని సమగ్రంగా అమలు చేయాలని , గిట్టుబాటు ధరలపై ఎమ్మెస్ పీ చట్టాన్ని చేయాలని ఏ ఐ యూ కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పీ. గవినోళ్ల వెంకటరెడ్డి , మండల అధ్యక్షులు బీ. చంద్రములు, ప్రధాన కార్య దర్శి అంజప్ప , చిన్న బాబు నాయకులు రవి , గోవిందు అన్నారు .సోమవారం అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు సలీంతో పాటు నాయకులు మాట్లా డు తూ రైతుల కు మద్ద తుగా ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో దేశ వ్యాప్తంగా రైతాంగ సమస్యల మీద పోరాడు తుంద న్నారు. ఈ నెల 9న డిమాండ్ డే గా జరపా లని పిలుపునిచ్చారు. దేశ ప్రజలు రైతులు అసంఘ టిత కార్మికులు జనవరి 9న డిమాండ్ డే ను జర పాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని నరేంద్ర మో డీ ప్రభుత్వం భారత్ క అన్నదాత భారత్ క భాగ్య విధాత అని పొగడ్తున్న దేశ ప్రజానీకానీ కార్పొరేట్ల కు వ్యవసాయాన్ని అప్పజెప్పారన్నారు.

అనంతరం తహ సీల్దార్ చింతా రవి కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో టీయూ సీఐ నాయకులు రామాంజనేయులు , చెన్నప్ప , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి గోవర్ధన్‌గౌండ్ల , ఎల్లప్ప, బాలరాజు, రైతు సంఘం నాయకులు హనుమంతు , నరసింహులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి మాంటిస్సోరి విద్యార్థిని ఎంపిక

అలంపూర్ : అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అక్కలి సాయి అహల్య, ఈ నెల 4, 5 తేదీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 14వ జిల్లా స్థాయి ఇన్ ఫయర్ ప్రోగ్రామ్ లో ఉత్తమ ప్రతిభను కనపరిచి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కేఎస్ వి. రవి ప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బహుమతిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్, జిల్లా డీఈఓ ఎం.డీ. ఘని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.ఎస్.వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని అక్కలి సాయి అహల్య మల్టిపర్పస్ పర్క్ లేషన్ ట్యాంక్ ప్రాజెక్టు ప్రజెంటేషన్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు, ఈనెల 7,8,9 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఇన్ ఫయర్ ప్రోగ్రామ్ లో పాల్గొన నున్నట్లు తెలిపారు. హెచ్ఎం పి. నాగలక్ష్మి , జీవశాస్త్ర ఉపాధ్యాయులు మురళీకృష్ణ మోహన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ దామోదర్ రాజ్, పదవ తరగతి ఇన్-చార్జ్ సత్తార్ వలి విద్యార్థిని అక్కలి సాయి అహల్య ను అభినందించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ధన్వాడ : ఆదివారం జనవరి 5న జరిగిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీలలో నారాయణపేట జిల్లాకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభ ప్యారడైస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ జీడిమెట్ల హైదరాబాద్‌లో ఆదివారం జనవరి 5న టైగర్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ స్థాయి కుంఫు కరాటే పోటీలలో నారాయణపేట మినీ స్టేడియం గ్రౌండ్ కరాటే క్లాస్ విద్యార్థులు కటాస్ విభాగంలో చైతన్య శరణ్య ఫాతిమా బంగారు పతకం ఇమ్రాన్ శివా చౌహాన్ వెండి పతకం , ఫైట్ విభాగంలో శ్రీనాథ్ అన్విత్ అక్షర బంగారు పతకం తో పాటు గ్రాండ్ ఛాంపియన్ షిప్ కూడా కైవసం చేసుకుంది. కే సాయి చరణ్ అభిలాష్ వెండి పతకం శరత్ దాండియాల్ చాంద్ పాషా చరణ్ కాంస్య పతకం సాధించినట్లుగా కరాటే వ్యవస్థాపకులు షిహాన్ సలాంబిన్ ఉమర్ డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ స్టైల్ నేషనల్ చీఫ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్లు శివ కోటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



గెలుపు పొందిన విద్యార్థులకు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఎల్ ఎస్ శీను, పీఈటీ రమణ ,రసూల్ సీనియర్ కరాటే మాస్టర్ కాసిం హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. టోర్నమెంట్ ఇన్‌చార్జ్ మొహమ్మద్ సలీం , కరాటే మాస్టర్స్ , అశోక్ , తాయప్ప , ధర్మేంద్ర, అనిల్ , నవీన్, శ్రీనివాస్ , అక్షర , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు, భోదన రుసుముల దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని అర్హతగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బిసి, దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థుల ఉపకారవేతనాలు, భోదన రుసుముల పథకానికి దరఖాస్తు గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సి కులాల అభివృద్ధి అధికారి కె. ఉమాపతి సోమవారం ఒక కటనలో తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబరు 1 నుంచి డిసెంబరు 31 వరకు ఈ పాస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు విధించగా, ధరఖాస్తులు తక్కువగా వచ్చినందున ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 7,44,060 మంది రెన్యువల్ విద్యార్థులు ఉండగా 4,08,171 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నందున, కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థుల సంఖ్య 4,83,254 మంది ఉంటారని ప్రభుత్వం అంచన వేయగా కేవలం1, 39,044 మంది మాత్రమే దరఖాస్తు చేయగా దీంతో ప్రభుత్వం దరఖాస్తు గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సి కులాల అభివృద్ధి అధికారి కే. ఉమాపతి తెలిపారు.

12న కబడ్డీ టోర్నమెంట్

నవ తెలంగాణ - ఊట్కూర్

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి మండలంలోని మల్లెపల్లి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపైర్ నిర్ణయం తుది నిర్ణయం అని, క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు. ఆసక్తిగల కబడ్డీ జట్లు సెల్. 9505151700, 8466099088, 8897364624లను సంప్రదించాలని కోరారు.

మాదక ద్రవ్యాల పై అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూర్

జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల ట్రాన్స్‌జెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలపై, మత్తు పదార్థాలు తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయని ఆర్థికంగా, ఆరోగ్యంగా, మానసికంగా బాధపడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య లక్ష్మీకాంత్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ లక్ష్యం

- పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ లక్ష్యం అని పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని సీపీఎస్ పాఠశాలలో పీఆర్ టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగాఎంఈఓ రామచంద్రాచారి మాట్లాడుతూ ఉపాధ్యా యులు హక్కు లతో పాటు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిం చాలని సూచించారు . అనంతరం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆశయాలను కొనసాగించాలన్నారు. స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ లక్ష్మారెడ్డి ఉపాధ్యా యుల సేవ చేస్తేనే దైవ సేవలా భావించేవారన్ని గుర్తు చేశారు. పెద్ద జట్రం గ్రామ పాఠశాల జీహెచ్ఎం గౌరమ్మ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు కోరం గోవర్దన్ , ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు పజల అహ్మద్‌తో పాటు పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ల నాయకులకు అరవింద్ కుమార్ , ఎల్కోటి నారాయణ రెడ్డి , పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా బాధ్యులు , మండలంలోని ప్రాథమిక సభ్యులు రవికుమార్ , శ్రీనివాస్, భాస్కర్, సత్యపాల్ నాగేష్, ఆనంద్ మహేష్, గురునాథ్, విజయ్ కుమార్, రాములు, మజర్, ఖాసీం, అబ్దుల్ సలాం మహేష్ నారాయణ ఆంజనేయులు, సభా సుల్తానా, మాధవి, ప్రేమకుమారి భ్రమరాంబ, శ్రీవిద్య, జయలక్ష్మి , మాధురి , మంజుల తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - మల్దకల్

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మల్దకల్ మండల కో ఆర్డినేటర్ టీ పద్మ ఆధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు రకాల డిమాండ్స్ సంబంధించిన వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు హాజరై మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు వరం అన్నారు. కూలీలకు పని వద్ద నీరు, నీడ ప్రథమ చికిత్సల సౌకర్యం కల్పించా లన్నారు.పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశ్రుతువు మరణించిన కూలీలకు తక్షణమే ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మొబైల్ ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని, కూలీలకు పారా, గడపార,గంప, తాగునీటిని తెచ్చుకోవడానికి కడవలు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కూలిడబ్బులు వారం రోజుల్లో కూలీల అకౌంట్లో జమచేయాల న్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్, ఫిక్స్ డే పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో చట్టబద్ధ రాజ్యాంగ పదవులలో ఉన్నవాళు మున్సిపల్ కార్మికుల సేవలపై గొప్పగా మాట్లాడుతున్నారని, కానీ మున్సిపల్ కార్మికుల జీవితాలపై మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ మల మూత్రాలను సైతం తొలగించి పట్టణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రతపై ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పీఆర్సీలో కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆర్థిక , సామాజిక గౌరవాన్ని పెంచే విధంగా ఉద్యోగ భద్రత కల్పించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వేతనాలు నెల నెల అందించాలని డిమాండ్ చేశారు. వేతనాలు సక్రమంగా అందించకపోవడంతో ఉద్యోగ భద్రత లేక అనారోగ్యాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యున్నత న్యాయస్థానాలు సైతం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎనిమిది గంటల పని దినాలు అమలు కాకపోవడం వల్ల కార్మికులు అనారోగ్యాల పాలావుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యూలర్ చేయాలని, రెండవ పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , జయమ్మ , పార్వతి , పద్మ , మండల కన్వీనర్ రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటిరియల్ అందజేత

నవతెలంగాణ - ధరూర్

హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరి యల్ అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత హాజరై 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల తాలూకాలో మొట్టమొదటి సారి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెటీరియల్‌ను తయారు చేసి తాలూకాలోని అన్ని ఉన్నత పాఠశాలలో దాదాపు 3000 మంది 10వ తరగతి గ్రామీణ విద్యార్థులకు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకొని క్రమశిక్షణ , పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చదివి మార్చిలో జరుగబోయే పరీక్షలను రాసి 10/10 మార్కులు సాధించి మీ తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు పేరు తీసుకు రావాలని సూచించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నాసింహా రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చదుకునే పేద విద్యా ర్థులకు తమ వంతు సహాయం అందించి తాలూకాను విద్యలో ముందుంచాలనే ఉదేశ్యంతో విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకోవడానికి ఈ మెటీరియల్‌ను తయారు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మెటీరియల్ పంపిణీ కి సహకరించిన విద్యాశాఖ, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ రవీంద్ర బాబు మాట్లాడుతూ మర్చి 21 నుంచి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని,హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ సభ్యులు మెటిరియల్‌ను తయారు చేసి అందించడంతో విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక మంలో తహసీల్దార్, ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు పేరు తీసుకురావాలి : ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు

విద్యార్థులు మంచిగా చదివి పాఠశాల, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీలకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను వంట సామాగ్రి, పాఠశాల ఆవరణ పరిశుభ్రత పరిశీలించి, సుచి శుభ్రత పాటించాలని, తాజా కాయగూరలు వండి పెట్టాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినులకు నిర్వహించే స్పెషల్ టెస్ట్ -1 హిందీ పరీక్షను పరిశీలించి, విద్యార్థినులు పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి రాసినట్లయితే బోర్డ్ పరీక్షలలో కోరిన మార్కులను సాధించవచ్చని సూచించారు. మండల ఫస్ట్ రావడానికి అహర్నిశలు శ్రమించాలని ఈ సందర్భంగా ఎంఈఓ పేర్కొన్నారు.

నేడు జిల్లాలో నీటి సరఫరా నిలిపివేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో మంగళవారం నీటి సరఫరా నిలుపుదల చేయనున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రేవులపల్లి, ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం మంగళవారం శుభ్రపరచడం జరుగుతున్నారు. 07వ తేదీ నాడు నీటి సరఫరా ఉండదని, ఆ తర్వాత యధావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

యువతీ,యువకులకు ఉచిత శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుం 30 సంవత్సరాల వయసు గల యువతీ, యువకులకు 30 రోజులు ఉచితంగా ఎలక్ట్రిషన్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ఎం.ప్రియాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సీ., ఇంటర్, డిగ్రీ, ఎలక్ట్రిషన్ (ఐటీఐ ఎలక్ట్రీషియన్/ ఇతరులు) అర్హత కలిగి శిక్షణ పూర్తి చేసిన వారికి ఎస్.ఎస్.డీ.సీ సర్టిఫికెట్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 08వ తేదీ ఉదయం 11:30 గంటల నుంచి 12:30 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తిగలవారు క్రింది ఫోన్ నంబర్లు 6303430789, 9030421360 ద్వారా సంప్రదించి జాబ్ మేళా-గద్వాల గ్రూప్ ద్వారా జూమ్ లింక్ పొందవచ్చని, వివరాలకు ఈ నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

కండక్టర్‌పై దాడికి నిరసన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డ్యూటీలో ఉన్న కండక్టర్ పై ప్రయాణికుడు దాడి చేయడం నిరసిస్తూ సోమవారం గద్వాల ఆర్టీసీ బస్టాండ్ ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం TS33T 1666తో సర్వీస్ చేయు చుండగా ఐజ నుంచి 9 గంటలకు బయలుదేరి గద్వాల్ కు వచ్చుచుండగా ప్రయాణికుడు తాగి బస్సులో వెనక సీటులో పడుకొని ఉన్నాడు. అతని లేపి టికెట్ తీసుకోమని అడగగా రూ.500 ఇచ్చి టికెట్ తీసుకున్న తర్వాత కండక్టర్‌పై చేయి చేసుకొని, నానా బూతులు తిట్టుతూ చేయి చేసుకున్నట్లు కండక్టర్ తెలిపారు. ఈ సంఘటన మలకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, లే అవుట్ మ్యాప్, ప్రదేశ వివరాలు, నిర్మాణ పత్రాలు పరిశీలించారు. ఇళ్లను లోపల, బయట, పైకప్పు వరకు పూర్తిగా పరిశీలించి,పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గోనుపాడు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ రామ్ చందర్,ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

స్పందించకపోతే పోరాటాలే : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే ప్రతిఘటన, పోరాటాలేనని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వీ.వీ నరసింహ అన్నారు. రాష్ట్ర కమిటీ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌరసరాఫరా శాఖలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గత ఆరు రోజుల నుంచి నిరవధిక సమ్మెలో ఉన్నారని అన్నారు. కార్మికులలో ఎక్కువగా సామాజికంగా ,ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారే ఉన్నారని, వీరంతా రోజు మండల స్టాక్ పాయింట్ల నుంచి డీలర్ షాపులకు పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంకు అంగన్వాడీ కేంద్రాలకు హాస్టల్‌లకు సరఫరా చేస్తూ.. ప్రజా పంపిణీ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేస్తున్నారని అన్నారు. హమాలీ కార్మికుల వేతన రేట్లకు సంబంధించి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్మిక సంఘాలతో ప్రభుత్వం అధికార యంత్రాంగం చర్చించి హమాలీ రేట్ల జీవో విడుదల చేయడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తున్నదని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ఒప్పంద ముగిసి మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు జీవో విడుదల చేయలేదని , దీంతో ఈ కాలంలో కార్మికులకు రావలసిన వేతన పెంపు రెట్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హమాలీ కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల విషయంలో ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు స్పందన రాలేదని , ఇది కొనసాగితే అన్ని రం గాల కార్మికులను కలుపుకొని ప్రతిఘటన పోరాటాలను రూప కల్పన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతన రేట్లకు సంబంధించిన జీవోను విడుదల చేసి ఏరియార్స్ తో సహా చెల్లించేందుకు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని, లేనిపక్షంలో ఉద్యమ తీవ్రత పెరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లై యూనియన్ జిల్లా అధ్యక్ష , కార్య దర్శులు బీ. సవారి, మద్దిలేటి , సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, సహాయ కార్యదర్శి శివకృష్ణ , వీరేష్ , మునిందర్ ,ఖాజా , రఫీ , రాజు , హనుమన్న , అశోక్ , మల్లన్న , నరేష్ , జిల్లాలోని వివిధ మండలాల స్టాక్ పాయింట్ల నుంచి సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



రైతు భరోసా రూ. 15వేలు చెల్లించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు రూ. 15వేలు చెల్లించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు చెల్లించే డబ్బులపై మాటమార్చడాన్ని నిరసిస్తూ సోమవారం అయిజ మండల కేంద్రంలో బీఆర్ఎస్‌వీ నాయకులు నిరసన చేపట్టారు. దీంతో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఆనాడు రైతు బంధు కింద కేసీఆర్ రూ. 10,000 ఇస్తే రేవంత్ రెడ్డి బిచ్చమన్నారు.. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నది ఏమిటి? నువ్వు పెంచిన రూ. 2000 వేలు ఏమిటి అని ప్రశ్నించారు. హామీలకు కోత పెడుతూ రేవంత్ రెడ్డి రాబందుగా మారారని అన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ.15000 ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి రూ.12 వేలకు కుదించడం అంటే రైతులను నిట్టనిలుగా ముంచడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందికే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. ఈ ద్రోహాన్నీ రైతులు క్షమించబోరన్నారు. రైతు భరోసా పై మాట మార్చినందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజాక్షేతంలో ముక్కు నేలకు రా యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్‌వీ మండల అధ్యక్షులడు మత్తాలి, నాయకులు నేష వెంకటేష్, రంగస్వామి, మంగళి రవి, మాధవ్, రైతులు సలీమ్,సైమన్, షఫ్రిక్, శివ, రైతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - గట్టు

రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా,రైతాంగానికి సంఘీభావంగా ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు.. బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం గద్వాల గట్టు మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.15,000లను రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బస్వారాజు,బీఆర్ఎస్ సీని యర్ నాయకులు పీ.జయసింహ రెడ్డి,మాజీ సర్పంచ్ సామెల్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ టీఆర్ఎస్ వెంకటేష్, తిమ్మప్ప గౌడ్,ఎస్ రాము నాయుడు, రాయపురం వీరేష్, బ్యోల గూడెం నాగరాజు,బాసు గోపాల్,రోళ్లి కృష్ణ,కొళాయి భాస్కర్,గుడిసె నర్సింహ, బాసు నాయుడు,రవి నాయుడు,కంగారు తిమ్మప్ప, ముని, జక్కి ఆంజనేయులు,జి తిమ్మప్ప, రవి, లోకేష్, గురు స్వామి, చిరంజీవి, మధు, వీరేష్, పవన్, వంశీ, అనిల్, రాజేష్, తిమ్మారెడ్డిస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15 వేయిలు అందిస్తామని చెప్పి రూ.12 వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని బాసు హనుమంతు నాయుడు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు.. గద్వాల నియోజకవర్గంలోని ధరూర్, కేటీదొడ్డి మండలాల్లో ఆ పార్టీ నాయకులతో కలిసి,ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని, రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మోనేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బసవరాజ్,శ్రీ రాములు, వెంకటేష్ నాయుడు,మాజీ సర్పంచ్ సామేలు, ముని మౌర్య, ఎస్.రాము నాయుడు, రవీందర్, అబ్రహం, కృష్ణ రెడ్డి, నక్కరవి, మల్లాపురం రవి, బోయ ల గూడెం నాగరాజు, భాసు గోపాల్, గుడిసె నరసి ంహ, బాసు నాయుడు, రవి నాయుడు, కంగారు తి మ్మప్ప, ముని,జక్కి ఆంజనేయులు, లోకేష్, వీరేష్, పవన్, అనిల్, రాజేష్, తిమ్మప్ప గౌడ్, సురేష్, గోపి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డుపై బఠాయించి నిరసన వ్యక్తం చేశారు . రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు పిలుపులో భాగంగా మల్దకల్ మండలకేంద్రంలోని బస్టాండులో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.15,000లను రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు వీరేష్ గౌడ్ , పుణ్యమూర్తి , శేఖర్ నాయుడు, తిరుమలేష్ , నారాయణ , మునెప్ప , సలీం , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణికి ప్రజా సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది తమతమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ్‌రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరి ంచారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చైనా మాంజా నిషేదం : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వల్ల ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ టీ శ్రీనివాసరావు హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనామాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,చైనా మాంజా విక్రయాలు, విని యోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని పేర్కొన్నారు. చైనా మాం జాను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధా రణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చైనా మాంజా రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని, ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేయాలని,ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, , వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ ఎస్పీ కోరారు.

చలో హైదరాబాద్‌కు తరలిన టీఎన్జీవోస్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్‌లో జరిగే కేంద్ర సంఘ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సోమవారం హైదరాబాద్‌కు వెళుతున్న వాహనాలకు ఎన్జీవోస్ కేంద్ర కార్యదర్శి ఎన్. భీమన్న జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలకు మనమందరం తరలి వెళ్లడం మన సంఘ ఐక్యమత్యంను చూపడం, కేంద్ర సంఘ నాయకులు మన ఐక్యతను గుర్తించడం మన సమస్యలకు పరిష్కార మార్గం ఏర్పడుతుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వివిధ శాఖలో పని చేస్తున్న టీఎన్జీవోస్ ఒకే వేదికపై కలుసుకోవడం శుభసూచకం అని, పరస్పర పరిచయం చేసుకొని మన అభిప్రాయాలు పంచుకునే సువర్ణ అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, జిల్లా కోశాధికారి విష్ణు, సాంస్కృతిక కార్యదర్శి మురళీ, టీఎన్జీవో జిల్లా నాయకులు సుధీర్ గౌడ్, వన్నవాడ రమేష్ మరియు వివిధ యూనిట్ల సంఘ నాయకులు కృష్ణ, పవన్, శేఖర్, రామకృష్ణ, వీరన్న, శ్రీనివాసులు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పూర్తి చేసిన పేద నిరుద్యోగులైన, అర్హులైన క్రైస్తవ మైనారిటీ మహిళలకు "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" కింద ఉచిత గృహ కుట్టుమిషన్లను అందజేయనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పీ రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టీజీసీఎంఎఫ్‌సీ, ప్రభుత్వ సంస్థ ద్వారా టైలరింగ్ కోర్స్ లో నైపుణ్యాలను స్వయం ప్రతిపత్తితో పెంచుకునే ఉద్దేశంతో THOBMMS వెబ్ పోర్టల్ ద్వారా క్రైస్తవ మైనారిటీ మహిళలు తమ దరఖాస్తు ఫారంలను tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 6 నుంచి 20వ తేదీ సాయంత్రం 5.00 గం. వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు ఒక హార్డ్ కాపీని అవసరమైన పత్రాలతో పాటు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. క్రైస్తవ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు, విడాకులు పొందినవారు , వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కనీస విద్యార్హత 5 వ తరగతి చదివి ఉండాలని, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, వయోపరిమితి 18 నుంచి 55 సంవత్సరాలు (ఓటర్ ఐడీ కార్డు) కలవారు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలని, ప్రభుత్వం ద్వారా టీజీసీఎంఎఫ్‌సీ టైలరింగ్ కోర్సులో శిక్షణ ధ్రువీకరణ పత్రం ఈ పథకానికి అర్హత అని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా టీహెచ్‌ఎంఎఫ్‌సీ నుంచి ఆర్థిక సహాయం పొందలేదని దరఖాస్తుదారుడు స్వీయ ప్రకటన ఇవ్వాలనీ, మిగితా వివరాలకు సెల్ నెంబర్ 7013032567 సంప్రదించాలని కోరారు.

ఆలూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆలూరు గ్రామంలో అంజనేయస్వామి జాతర సందర్భంగా ఆలూరు రవి, వీరేష్, వెంకటేష్, బసవరాజు, పరుశరాము, సందీప్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీఎల్ ప్రిమియర్ లీగ్ సీజన్- 4 క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత ఆదేశానుసారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.తిరుమలేష్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమేనని, భవిష్యత్‌లో విజయం సాధించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు గుడిసె తిమ్మప్ప, వెంకట్రాములు, తిమ్మారెడ్డి, డాక్టర్ శివకాంత్,పెద్ద కురువ రాముడు,మేస్త్రీ తిమ్మప్ప, షీల్డ్ దాత ఉల్లిగేపల్లి నర్సింహులు, యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్లు భాస్కర్, జగదీష్, రంజీత్, లోకేష్ నాయక్, తారికి గోవింద్,గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల..
దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా యందు 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల నుంచి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుల గడువు మార్చి 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ సరోజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ప్రస్తుత రెన్యూవల్ విద్యార్థులు తమ వివరాలను www. epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతి నిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన దరఖాస్తు ఫారంలను నమోదు చేసేందుకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ప్రైవేటు కళాశాల యాజమాన్యం తమ "డిజిటల్ కీ" జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఈ.డి.ఎంసెక్షన్‌లో సంప్రదించి తీసుకోవాలని కోరారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - గట్టు

బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ వద్దు మాకు పెళ్లి .. బడికె పోతాం మేము అనే పోస్టర్లను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీ చెన్నయ్య ఎంఈఓ నల్లారెడ్డి , తహసీల్దార్ సరితా రాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోని పంచాయతీ కార్యదర్శిలు శివ శంకర్, ఎంపీఎఫ్ పొల్యూషన్ మండల ఇన్‌చార్జ్ వీరేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.